
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 121 | సోమవారం 24 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-




### ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ..

# ప్రపంచ మార్కెట్లే లక్ష్యం



**అమరావతి**

వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియతో ఉత్పత్తుల విలువ పెరిగి, రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరు వద్ద ఏర్పాటు చేసిన 'గార్మే పాప్ కార్నికా' నాన్-జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులపై ఉన్న ప్రేమతో ఉపరాష్ట్రపతి ఏలూరు జిల్లాకు వచ్చి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించారు. గార్మే పాప్ కార్న్ సంస్థ మన దేశీయ నేలపైనే రైతులతో కలిసి నాన్-జీఎంఓ విత్తనాలను ఉత్పత్తి చేయడం అభినందనీయం. నూజివీడు గడ్డపై పండిన ఈ పాప్‌కార్న్ దేశవిదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణం" అని అన్నారు. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, దేశీయ పాప్‌కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉండటంపై గార్మె సంస్థను ఆయన ప్రశంసించారు. ఇప్పటివరకు పాప్‌కార్న్ కోసం బ్రెజిల్ వంటి దేశాలపై ఆధారపడ్డామని, ఇకపై ఆ సంపద మన దేశంలోనే ఉంటుందని తెలిపారు. "ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారాలి. రైల్వే స్టేషన్లలోనూ వీటి కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. - మిగతా3లో

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు

### మాజీమంత్రి సాకే శైలజానాథ్ ను అడ్డుకున్న పోలీసులు




**అంకుశం న్యూస్, నంద్యాల, ఆగస్టు : 24**

రాయలసీమ ద్రోహి చంద్రబాబు నాయుడు అని రాయలసీమ వార్షిక రాయలసీమకే అన్యాయం చేస్తున్నారని బాబు తీరు మారలేదు అని చరిత్రలో చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మాజీమంత్రి శైలజనాథ్ అన్నారు రాయలసీమ సాగునీటి హక్కుల సాధన సమితి టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నమని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ హయాంలో విస్తరణకు నోచుకుని రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలకు కీలకంగా మారిందని తెలిపారు. కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు ప్రాంతాలకు కూడా నీటి భద్రత కల్పించే సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిస్థాయిలో వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. శ్రీశైలం జలాశయంలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రాయలసీమలోని అనేక ప్రాజెక్టులు ఎందుకు ఖాళీగా ఉన్నాయి? అని ప్రశ్నించారు. గోరకల్లు, అవుకు వంటి రిజర్వాయర్లు ఎందుకు నిండడం లేదని, రైతులకు అవసరమైన సాగునీటిని ఎందుకు - మిగతా2లో

# నారా లోకేష్ ఈనెల 25న రాయదుర్గంలో పర్యటన



**అంకుశం ప్రతినిధిఅనంతపురం, ఆగస్టు 24 :**

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం లోలిఈనెల 25వ తేదీన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఒ కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీన మంగళవారం ఉదయం 07.20 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయలుదేరి 08:20 గంటలకు జిందాల్ విజయనగర్ విమానాశ్రయంకు చేరుకుంటారు. అక్కడి నుంచి 08.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 09.40 గంటలకు కర్ణాటక రాష్ట్రం బళ్లారి మండలం హాలకుందికి చేరుకుని 10 గంటల వరకు సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డ్ ను మంత్రి సందర్శన చేస్తారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి మండలం హాలకుంది నుంచి ఉదయం 10 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 10:45 గంటలకు రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి 11:15 గంటలకు బయలుదేరి 11.50 గంటలకు కణేకల్ మండలం, హులికెర గ్రామం, కణేకల్ క్రాస్ కు చేరుకుని మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు సుజ్లాన్ విండ్ టర్బైన్ తయారీ విస్తరణ యూనిట్ - మిగతా2లో

### 22ఏ భూముల అంశంలో

# ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు




**హైదరాబాద్**

22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని.. వారికి న్యాయం చేస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలో ఉన్న వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశాం. రిలాక్సేషన్ వచ్చిన వాటిని క్లియర్ చేశాం. మేడ్చల్‌లోని భూదాన్ భూముల్లోని వాటిని తిరస్కరించాం. ఈనెల 18 నుంచి టోల్‌ఫ్రీ నంబర్‌కు 1162 కాల్స్ వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చిన కాల్స్‌ను జిల్లాల వారీగా పంపించాం. ప్రైవేటు ఆస్తులవి కాకుండా ప్రభుత్వ ఆస్తుల సమస్యలే ఎక్కువ. 22ఏకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన వాటిని 24 గంటల్లో క్లియర్ చేశాం.



# మంత్రి సుభాష్ చొరవతో గొల్లపాలెం- కుయ్యేరు రోడ్డుకు మోక్షం





**రూ.37.65 కోట్ల రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం**
**దశాబ్దాల నిరీక్షణకు కూటమి ప్రభుత్వంతో తెర**
**పనులను పరిశీలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**
**అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విషప్రచారం:**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 24:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో గొల్లపాలెం – కుయ్యేరు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దశాబ్దానికి పైగా నిధుల కొరతతో నిర్మాణానికి నోచుకోకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన గొల్లపాలెం--కుయ్యేరు రహదారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముగింపు పలికింది. రూ.37.65 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన సుమారు 13 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కాజులూరు మండలంలో జరుగుతున్న ఈ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా ఆర్అండ్బీ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఇప్పటికే రూ.19.25 కోట్ల మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రహదారులు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అభివృద్ధి పనులు చేపట్టకుండా కాలయాపన చేసిన గత పాలకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారానికి దిగుతున్నారని

వివిధ దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా తారు, ఇతర ముడి సరుకుల లభ్యతలో ఏర్పడిన ఇబ్బందుల వల్ల పనుల్లో కొంత ఆలస్యం జరిగిందని, ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధిని చూపిస్తున్నామని నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.

గొల్లపాలెం చెరువు అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.2 కోట్లు, కాజులూరు మండల సమగ్ర అభివృద్ధికి మరో రూ.16 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, అభివృద్ధి--సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతోందని పేర్కొన్నారు. చోడవరంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న కబేళా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని నిర్వాహకులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తామని, వైసీపీ పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అభివృద్ధి బాటలోకి తీసుకొస్తూ

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసామని మంత్రి సుభాష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీడీవో జె రాంబాబు, ఆర్ అండ్ బి జె ఈ ప్రసన్న, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, అన్యం శ్రీరామచంద్రమూర్తి, జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, చుండ్రు వీర్రాజు చౌదరి అంగర కృష్ణ, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, వనుం వీరబ్రహ్మం, రెడ్డి శేషారావు, దడాల నాగార్జున, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, ధరణి, చందాల మల్లిబాబు, తాడి రామారెడ్డి, తోట కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ఆర్అండ్బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ.. ప్రపంచ మార్కెట్లే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొండపల్లి కొయ్యబొమ్మల వంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరాలి. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూస్తున్నాయి. పసుపు, మిరప, ఆక్వా ఉత్పత్తులకు విలువ జోడించి ఎగుమతి చేయడమే మా లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉత్పత్తులు మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయని, ఈ శాతాన్ని పెంచడం ద్వారా అధిక సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, ముఖ్యంగా యువత ఈ రంగంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జల భద్రతే కీలకం**

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తూ.. "రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా మార్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో సీమను అభివృద్ధి చేస్తాం. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడామని గుర్తుచేశారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి తెలిపారు. "గోదావరి-కృష్ణా, తుంగభద్ర, పెన్నా-కావేరీ నదుల అనుసంధానంతో 4 రాష్ట్రాల్లో నీటి సమస్యలు తీరతాయి. గంగ, మహానది, గోదావరి నదులను కూడా కలిపితే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. నీటి భద్రత సాధిస్తే దేశాభివృద్ధి అన్‌స్టాపబుల్" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్..

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఆయన్ను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా విధానంలో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మద్యం రవాణా కేసులో విచారణ నిమిత్తం కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆదివారం రాత్రి ఆయన్ను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ తర్వాత ఈడీ కార్యాలయానికి తరలించారు. సోమవారం ఉదయం కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కారుమూరికి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం, పోలీసులు కారుమూరి నాగేశ్వరరావును చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యాపార కార్యకలాపాల్లో జరిగిన అవకతవకలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో కారుమూరి నాగేశ్వరరావును నిందితుడిగా పేర్కొన్నారు. ఆయన రిమాండ్‌తో ఈ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

## ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఎల్‌నినో ప్రతికూల ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలను ఆదుకునేందుకు హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ కాలువల ద్వారా సాగు, తాగునీటిని అందించామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజలకు ఎటువంటి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రైజింగ్ స్టార్‌గా నిలిచిన నారా లోకేశ్ నాయకత్వంలో డ్రోన్ హబ్‌తో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. కర్నూలు జిల్లాకు రెండు విడతల్లో 10 గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయని, వచ్చే ఏడాది ఆలూరుకు మరొక గురుకులాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. రాయలసీమ ప్రాజెక్టుల అంశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో

## నారా లోకేష్ ఈనెల 25న రాయదుర్గంలో పర్యటన

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభోత్సవానికి హాజరవుతారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి 2:15 గంటలకు కణేకల్ మండలం నల్లంపల్లి గ్రామంవద్ద నవాజ్ డైరీ ఫామ్ కి చేరుకుని, అక్కడ 3 గంటల నుంచి సాయంత్రం 05:30 గంటల వరకు కార్యకర్తలతో సమావేశం అవుతారు. అనంతరం అక్కడి నుంచి 05:30 గంటలకు బయలుదేరి జిందాల్ విజయనగర్ విమానాశ్రయంకు చేరుకుని మంత్రి హైదరాబాద్ వెళ్తారు.

## రాయలసీమ ద్రోహి చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. "శ్రీశైలం నిండుగా ఉంటే రాయలసీమ ప్రాజెక్టులు ఎందుకు ఖాళీగా ఉండాలి?" అని ప్రశ్నించిన ఆయన, రాయలసీమకు రావాల్సిన నీటిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమకు నీరు అడగడం ఎవరి మీదా దయ కోరడం కాదని, అది రాయలసీమ ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. తుంగభద్రతో పాటు కృష్ణా నది ద్వారా రాయలసీమకు రావాల్సిన నీటి వాటాను సక్రమంగా అందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీమంత్రి సాకే శైలజానాథ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## మేఘాలు గాలిలోనే ఆవిరి..!!

-మొదటిపేజీ తరువాయి

ఉదారవాదులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని అమలు చేసినట్లు వృద్ధులు తెలియచేస్తున్నారు. ఇదిలా ఉండగా నానాటికి వేరుశనగ పంట ద్వారా జరిగే నష్టాలను చూసి రైతులు తీవ్ర నిరాశా నిస్పృహలకు గురైనారు. ఈ నేపథ్యంలో వేరుశనగ స్థానంలో కంది, మొక్కజొన్న, ఆముదం పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశాలుగానీ, సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు కానీ ఎక్కడా కనిపించడం లేదు. ఏ కోశానా రైతుకు పంట సాగుపై ఆశలు చిగురించడం లేదు. వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం కూడా అంతంత మాత్రమే కావడంతో ఈ ఏడాది కరువు కూడా గతంలో మాదిరిగా చరిత్రలో నిలిచిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవడంలో ఏ మాత్రం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. పరిస్థితులు చూస్తుంటే సమీప భవిష్యత్ లో గ్రామీణ ప్రజలు కుటుంబాలతో సహా భారీగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామాలలో ఎవరిని కదిలించినా వారి ముఖంలో నవ్వు మాయమైంది. కుటుంబపోషణ, పిల్లల చదువులు, వివాహాలు, వారి భవిష్యత్ పట్ల ఆశలు అడుగంటాయి. వర్షాలు లేక పచ్చిక బయలు కూడా ఎండిపోవడంతో పశువుల పోషణ పశుగ్రాసం లేక భారంగా మారింది. విదిలేక రైతులు తమ పశువులను కబేళాకి తరలించడం ఇప్పటికే ప్రారంభం అయింది. కాగా రైతుకు వ్యవసాయంతో పాటు బ్రతుకు తెరువుకు ఆలంబనగా నిలిచే పాడి సైతం పశువుతో పాటు కనుమరుగు అవుతోంది. ఏది ఏమన్నా ప్రజాజీవనం అస్తవ్యస్థంగా మారింది. ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టని పక్షంలో జనజీవనం స్తంభించి మళ్ళీ రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం నెలకొంది. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న అప్పులను పరిగణలోకి తీసుకోకుండా బ్యాంకర్ లు రైతులపై నమ్మకంతో కొత్త రుణాల మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎకరా రూ.6 లక్షల విలువచేసే భూములపై బ్యాంకర్లు ఎకరాకు కేవలం రూ.40 వేలు మాత్రమే అప్పుగా ఇచ్చి చేతులు దులుపుకోవడం ఆశ్చర్యకరం. రైతులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ రుణం పరిమితిని బ్యాంకర్లు పెంచాలని రైతులు కోరుతున్నారు.

## నాకు తెలుగు అర్థమవుతుంది

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సీఎం చంద్రబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించి సభలోని వారిని అలరించారు. తనకు తెలుగు అర్థమవుతుందని.. కానీ స్పష్టంగా మాట్లాడలేనని చెప్పారు. మన దేశంలో జనవరి 14న సంక్రాంతి పంటల పండుగను విభిన్న పేర్లతో కలిసికట్టుగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణల్లో సంక్రాంతిగా, తమిళనాడులో పొంగల్‌గా, పంజాబ్‌లో లోహ్రీగా, అసోంలో బిహూగా పిలుచుకుంటామని గుర్తుచేశారు. దేశంలో 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులు దాదాపు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను పండించడం అభినందనీయమన్నారు. అమెరికా నుంచి పాప్‌కార్న్ దిగుమతి చేసుకోవడం మానేసి, మనమే అక్కడికి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. డ్రోన్లను రైతులకు అద్దెకు ఇచ్చే పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1,200 కోట్లను మహిళా సంఘాలకు కేటాయించిందని వివరించారు.

## పంట ఆరోగ్య స్థితిగతులపై ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా అవగాహన



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 24 :** వాసర్ ల్యాబ్, హైదరాబాద్ ప్రతినిధులు ఏపీ ఎయిమ్స్ ద్వారా ఎరుపు (అలెర్ట్), ఆరెంజ్ (వాచ్), ఆకుపచ్చ (నార్మల్) రంగులలో ఉన్న ల్యాండ్ పార్సెల్సును ( సర్వే నెంబర్లను) అందులో సాగుచేసిన వివిధ పంటల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ముందుగా వేసిన పంట మరియు ఆలస్యంగా వేసిన పంటల ఆరోగ్య స్థితిగతులు (పంట ఎండడం, నీటి ఎద్దడి, చీడపీడలు తెగుళ్లు ఆశించడం వంటి విషయాలపై ఉరవకొండ మండలంలోని లత్తవరం షేక్షాన్పిపల్లి, బుధగవి, వెలిగొండ గ్రామాల్లో ఉరవకొండ డివిజన్ ఏడిఏ ఎస్ సత్యనారాయణతో కలిసి పర్యటించి అధ్యయనం చేయడం జరిగింది. బీ. చిదంబరెడ్డి (సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ ) మరియు పి. నిఖిల్ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) వాసర్ ల్యాబ్, హైదరాబాద్ వారు విచ్చేసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అధ్యయనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4.53లక్షల సాయం మృతుని భార్యకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు:24:** అనారోగ్యంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని 37వ డివిజన్ కు చెందిన శ్రీధర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. లక్షలకు లక్షలు ఖర్చు పెట్టినప్పటికీ ఆయన మరణించాడు. స్థానిక టీడీపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఎంఆర్ఎఫ్ ద్వారా దరఖాస్తు చేయించారు. దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి మృతుని కుటుంబానికి రూ.4.53లక్షలు వచ్చేలా చేశారు. ఈ చెక్కును మృతుడు శ్రీధర్ భార్య అరుణకుమారికి అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కును అందుకున్న అరుణకుమారి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదల వైద్య విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంత ఖర్చు అయినప్పటికీ సాయం చేస్తున్నారని ఇప్పటికే అర్బన్ నియోజకవర్గంలో 7కోట్లకుపైగా సాయం చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న అవార్డు ఇవ్వాలి

**ఆకుల శ్రీనివాస్ కుమార్**



**అంకుశం న్యూస్ విజయవాడ, ఆగస్టు 24:** ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవా తత్పరుడు మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భారతీయ చలనచిత్ర రంగానికి, విశేషించి తెలుగు సినిమా వైభవానికి దశాబ్దాలుగా అసమాన సేవలు అందిస్తున్న మెగాస్టార్ డాక్టర్ కే. చిరంజీవి కి దేశ అత్యున్నత పౌర పురస్కారమైన "భారత రత్న" ప్రదానం చేయాలని ప్రముఖ నటులు, సీనియర్ రాజకీయ నాయకులు మురళీ మోహన్ కోరడం అత్యంత అభినందనీయమని, మురళీ మోహన్ వ్యక్తం చేసిన అభిప్రాయానికి సంపూర్ణ మద్దతు తెలియ చేశారు. గత ఐదు దశాబ్దాలుగా నటుడిగా, డాన్సర్‌గా, కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న నటుడిగా చిరంజీవి తెలుగు సినిమా స్థాయిని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టారని ఆకుల శ్రీనివాస్ కొనియాడారు. సామాజిక సేవలో భాగంగా "చిరంజీవి బ్లడ్ బ్యాంక్" మరియు "ఐ బ్యాంక్" ద్వారా లక్షలాది మంది ప్రాణాలను కాపాడటమే కాకుండా, కరోనా సంక్షోభ సమయంలో చిత్రపురి కార్మికులను ఆదుకోవడంలో ఆయన చూపిన మానవత్వం అసమానమైనదన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు ప్రకటించిన 'పద్మవిభూషణ్' గౌరవం ఆయన కళా సేవకు దక్కిన గొప్ప గుర్తింపు. అయితే కళ మరియు సామాజిక రంగాలలో ఆయన అందించిన అపూర్వ సేవలకు అత్యున్నత పౌర పురస్కారమైన "భారత రత్న" లభించడమే సముచితమైన గౌరవమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగు వారందరి తరపున, కళాభిమానులందరి తరపున కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవి ని "భారత రత్న" పురస్కారంతో గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

## కానిస్టేబుల్ మల్లికార్జున కుటుంబాన్ని పరామర్శించిన పరిటాల సునీత



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 24** రోడ్డు ప్రమాదంలో మరణించిన రాప్తాడు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు.

మండలంలోని రామినేపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఈనెల19న కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున (37) ద్విచక్రవాహనంలో వెళ్తుండగా.. ప్రమాదానికి గురై మరణించారు. రాప్తాడు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సునీత మల్లికార్జున ఇంటికి వెళ్లారు. అతని భార్య, కుమారుడు, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధిగా ఉండే మల్లికార్జున ఇలా చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమన్నారు. అధైర్యపడద్దని.. మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కేజీబీవీ పాఠశాలలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

ఎంపీడీవో సల్మాన్ రాజు బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 24 కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎంపీడీవో సల్మాన్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కేజీ బీవీ పాఠశాలలో మంచినీటి సమస్యను ఎంపీడీవో సల్మాన్ రాజు పరిశీలించారు. పాఠశాల నందు రెండు మోటర్లు ఉన్నాయి అందులో ఒక మోటర్ ప్రాబ్లం రావడంతో ఒక చిన్న సమస్య ఏర్పడిందని అధికారులు గుర్తించారు. ఎస్ ఎస్ ఎ ఏఈ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ ఎస్టిమేషన్ రెడీ చేశారన్నారు. వర్క్ అండర్ ప్రాసెస్ లో ఉందన్నారు. పంచాయతీ నీటి కనెక్షన్ పాఠశాల ఇప్పిస్తామని ఎంపీడీవో తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా పని చేయండి






**రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు శిక్షణా తరగతులు**

**రాప్తాడు శాసనసభ్యురాలు ఎమ్మెల్యే సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 24** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పని చేయాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు, రెవెన్యూ, విద్యా, విద్యుత్, వ్యవసాయశాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అందరికీ గృహాలు, ఇంటింటికి కొళాయి, పీఎంఏవై-జే కింద వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, సూక్ష్మ సాగునీటి విస్తీర్ణం, ఉద్యాన పంటల విస్తీర్ణం, పాడి పరిశ్రమ అభివృద్ధి వంటి అంశాల గురించి చర్చించారు. ఇందులో ఆయా కార్యక్రమాల పురోగతి ఎలా ఉంది.. భవిష్యత్ లో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై శిక్షణ ఇచ్చారు. మరోవైపు పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇప్పటి వరకు నమోదైన ఫిర్యాదులు, వాటిలో గడువులోపు పరిష్కరించినవి, ఇంకా పరిష్కరించాల్సిన, పెండింగ్ లో ఉన్నఫిర్యాదుల గురించి చర్చించారు. అయితే మనకు వస్తున్న ఫిర్యాదులన్నీ ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వాస్తవంగా ప్రతి సోమవారం, లేదా మేము శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ లలో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. అత్యధిక ఫిర్యాదులు రెవెన్యూ, పంచాయతీరాజ్, ఫించన్ల కోసం వచ్చినట్టు సమాచారం ఉందన్నారు. ఇంకా ఎక్కువ స్థాయిలో ఫిర్యాదులు ఉంటున్నాయన్నారు. ఈ గణాంకాలను కేవలం ఫిర్యాదుల సంఖ్యగా చూడొద్దన్నారు. ఇవి కొందరి భవిష్యత్ కు సంబంధించినవి కూడా ఉంటాయన్నారు. పీజీఆర్ఎస్ డేటాను ఉపయోగించి, పదే పదే వస్తున్న ఒకే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. పాఠశాలల్లో భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి సమస్యలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా వైద్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాలు తదితర శాఖల్లో ప్రజలకు అందాల్సిన సేవల గురించి పర్యవేక్షించాలన్నారు. మన లక్ష్యం ప్రజలకు మెరుగైన పాలన, వేగవంతమైన సేవలు, సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమేనని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

## ఘనంగా లక్ష్మీ కుబేర హోమం, సామోహిక కుంకుమార్చన-హాజరైనమహిళాభక్తులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** ఘనంగా మంగళ గౌరీ సహిత చిత్రలేఖ కుబేర అష్టలక్ష్మి పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రావణమాసం, ఏకాదశి, మూల నక్షత్రం కావడంతో అనపర్తి పాత ఊరిలో వేంచేసి వున్న పురాతన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు బాదంపూడి కాళీ రామలింగేశ్వర శర్మ, కామేశ్వర శర్మ, సత్య ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి విశేషంగా కమలాలతో లక్ష్మీ కుబేర హోమం, సామోహిక కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యావాచనం, పంచగవ్య ప్రాసన, మండపారాధన, అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన, అష్టలక్ష్మి హోమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం బాదంపూడి కాళీ రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో భక్తులకు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీతను కలిసిన నూతన ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత.....



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్ : 24** తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీ, మహిళా పక్షపాతి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన దలవాయి రమాదేవి తన భర్త కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను కలిశారు. అనంతపురం నివాసంలో ఈ మర్యాదపూర్వక భేటి జరిగింది. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ ఎమ్మెల్సీ రమాదేవికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈసంధ్బంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. వారికి అన్నింటా సమ ప్రధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు మహిళల ప్రాతినిథ్యం ఎక్కువగా ఉండేలా చూస్తున్నారన్నారు. అలాగే బీసీలకు అత్యధిక అవకాశాలు కల్పించింది కూడా చంద్రబాబేనన్నారు. ఈ రోజు సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న మహిళకు, అట్టడుగు వర్గానికి చెందిన వడ్డెర కులానికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## రాముల స్వామి గుడి నిర్మాణానికి రూ.1.50 లక్షల విరాళం అందించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




అంకుశం న్యూస్,గాండ్లపెంట,ఆగస్టు:24:గాండ్లపెంట మండలం,మద్దివారిగొంది పంచాయతీ కోటపల్లి గ్రామంలో రాముల స్వామి గుడి నిర్మాణానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రూ.1.50 లక్షల విరాళాన్ని అందించారు.ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రెడ్డి భాష చేతుల మీదుగా ఈ నగదును గ్రామస్థులకు అందజేశారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు భార్గవ్,కోటపల్లి టీడీపీ నాయకులు ఎం.నాగరాజు, ఓబులేసు,మల్లేష్ నాయుడు,నారాయణప్ప,నరసింహులు, లక్ష్మీనారాయణ,నాగేంద్ర,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి జేసీ విష్ణువర్ధన్ కి వినతిపత్రం అందజేసిన విద్యార్థినేత అమర్ యాదవ్ ...



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 24** జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు ప్రజా సమస్య వేదిక లో జేసీ విష్ణువర్ధన్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ హాస్టల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాళ్ళు, నీటి సమస్య అధికంగా తాము అనేకసార్లు కలెక్టర్లకు, ఉన్నత అధికారులకు వందల సార్లు వినవించిన లాభం లేకుండా పోయిందన్నారు. నిన్న జిల్లాలో ఉన్నటువంటి శెట్టూరు మండలంలో ఉన్న ఎస్సీ హాస్టల్ 8 వ విద్యార్థి హర్షవర్ధన్ తేజ్ హాస్టల్ కాంపౌండ్ వాళ్ళు మీద పడి మరణించడం జరిగింది. మరొక విద్యార్థి అక్షయకి గాయాలు అవడం ఈ ఘటన బాధాకర విషయం అన్నారు. ప్రభుత్వాలు పేద విద్యార్థుల కోసం, విద్యార్థుల చదువుల కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్న లాభం లేకుండా పోతుంది. జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టళ్లకు కొత్త భవనాలు, కొత్త మరుగుదొడ్లు, కొత్త కాంపౌండ్ వాళ్లు, కొత్త నీటి కోసం బోర్లు తదితర వాటికి కొత్తగా నిధులు మంజూరు చేసి పేద విద్యార్థుల ఉన్న చదువులకు సహాయం చేయాలని జేసీకి విన్నవించారు.అదేవిధంగా నిన్నటి రోజున మరణించిన ఎస్సీ హాస్టల్ విద్యార్థి హర్షవర్ధన్ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని,గాయపడిన విద్యార్థి అక్షయకు వైద్యం ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని మీ ద్వారా వేడుకుంటున్నాము. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్టల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉన్నత అధికారులను ఆదేశించి సమస్యలకు నాంది పలకాలన్నారు. విద్యార్థి నేతలతో జేసీ విష్ణువర్ధన్ హాస్టల్ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ.... దలవాయి రమాదేవి

**అంకుశం న్యూస్అనంతపురం ,ఆగస్టు 24:** అనంతపురం జిల్లా నుంచిఇటీవల నూతన శాసనమండలి సభ్యురాలు (ఎమ్మెల్సీ) గా ఎన్నికైన శ్రీమతి దలవాయి రమాదేవి గారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో గౌరవ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలుఅంశాలపై చర్చించారు.
జిల్లా ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సమన్వయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ శ్రీమతి దళవాయి రమాదేవి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుటుంబసభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## పెద్ద కాలువ ఆక్రమణ ఇల్లు తొలగింపు...... ప్లాట్‌లు కేటాయింపుతో సుఖాంతం...

**లబ్ధిదారులకు దగ్గరుండి ప్లాట్ లు కేటాయించిన కమీషనర్ టీవీ రంగారావు**

**వారికి అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 24:** గత రెండు రోజులుగా మండపేటను కుదిపేస్తున్న ఆక్రమణ ఇళ్ల తొలగింపు కథ సుఖాంతం అయ్యింది. అధికారులు దగ్గరుండి ఇల్లు కోల్పోయిన నిర్వాసితులను టిడ్కో, రాజీవ్ గృహకల్ప కాలనీలకు తరలించారు. వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగా వారికి తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కమిషనర్ టి.వి. రంగారావు ఆదేశించారు. దీంతో ఇక్కడితో ఈ వివాదానికి తెరపడినట్లు అయ్యింది. మరోవైపు ఆక్రమణలను తొలగించిన చోట అధికారులు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు.

## ఖాద్రి వాకర్ అసోసియేషన్ తొలి కార్యవర్గం ఎన్నిక



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:24:** కదిరి పట్నంలో పది సంవత్సరాలనుండి నిర్వహిస్తున్న ఖాద్రి వాకర్స్ అసోసియేషన్ కు 11-8-26 తేదీన 129/2026 నంబరతో హిందూపూర్ సబ్ రిజిస్టర్ ఖాద్రి వాకర్స్ అసోసియేషన్ ను రిజిస్టర్ సొసైటీగా సర్టిఫై చెయ్యడమైంది.అందులో భాగంగా సోమవారం కదిరి పట్టణము ఎంజి రోడ్ లోని కన్యాకాపరమేశ్వరి ధ్యాన మందిరంలో ఖాద్రి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ప్రామాణ స్వీకరం చెయ్యడం జరిగినది.గౌరవఅధ్యక్షులుగా డాక్టర్ ప్రసాద్,ప్రెసిడెంట్ గా డాక్టర్ శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ విద్యాసాగర్, సెక్రటరీగా హెడ్మాస్టర్ భాస్కర్,జాయింట్ సెక్రటరీగా లాయర్ పిడిగు రవీంద్రబాబు ప్రమాణ స్వీకారం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ డాక్టర్ శంకరయ్య,డాక్టర్ మదన్ కుమార్,డాక్టర్ మధుసూదన్ రెడ్డి తో పాటు టీచర్స్ పాల్గొని విజయవంతం చేసారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 24:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపుమేరకు అనపర్తి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులందరికీ వెంటనే రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ చేసేంతవరకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ విజయ్ కుమార్, చైతన్య రాజు, నౌషాద్, క్రాంతి, ఇందిర, పద్మావతి,అమ్మాజీ,హెప్సిబా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు,స్తంభాలు మార్చండి

విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం, ఆగస్టు:24:** నగరంలోని కొన్ని కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు,స్తంభాలను వెంటనే మార్చాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సమీక్ష నిర్వహించారు.నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పెండింగ్ పనులు,కొత్తగా మంజూరైన పనుల గురించి చర్చించారు. పెండింగ్ పనులకు నిర్దిష్ట గడువు నిర్ణయించి పూర్తి చేయాలని సూచించారు.అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని,రోడ్డు విస్తరణలు,కొత్త లేఅవుట్లు, అభివృద్ధి పనులకు అనుగుణంగా స్తంభాల మార్పులు చేయాలని సూచించారు.తక్కువ ఎత్తులో,ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలన్నారు.అధిక లోడ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి సామర్థ్యం పెంపు,అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలన్నారు.ప్రధాన రహదారులు, కాలనీలు,ముఖ్య కూడళ్లలో పనిచేయని స్ట్రీట్ లైట్లను మార్చాలన్నారు.నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు అందుతున్న ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించే వ్యవస్థ ఉండాలన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీల ఇళ్లపై సోలార్ ఏర్పాటు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని వీలైనంత ఎక్కువ మంది సబ్సిడీపై వచ్చే సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# గార్లదిన్నెలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠ





**ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు**

**అంకుశం న్యూస్ బుక్కరాయసముద్రం ఆగస్టు 24** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నెలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ గారు అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యత కల్పించి, వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఎన్టీఆర్ గారి పాత్ర చారిత్రాత్మకమని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ద్వారా ఆయన సేవలను, సిద్ధాంతాలను మరోసారి స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని పూల నాగరాజు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు గారు, శింగనమల నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మన్నెం సుబ్బారెడ్డి , మాజీ జడ్పీటీసీ రామలింగ రెడ్డి గారు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి , టిడిపి నాయకులు పశువుల శ్రీరామరెడ్డి , శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, క్లస్టర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**అంకుశం న్యూస్ పుట్టపర్తిఆగస్టు 24:** పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, భూగర్భ జలమట్టాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖఎణ (ఛ్గీఖీజ) అనంత అరణ్య ప్లాంటేషన్ పనులను మరియు రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ (వర్షపు నీటి నిల్వ నిర్మాణం) ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ స్వయంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో నాటిన ప్రతి మొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ, వాటిని దత్తత తీసుకుని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటడం ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుంచే పర్యావరణ స్పృహ పెరుగుతుందన్నారు. 'అనంత అరణ్య' ప్రాజెక్ట్ కింద చేపడుతున్న నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సిబ్బంది తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా ఇంకుడు గుంతలు, హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల ద్వారా భూగర్భంలోకి మళ్లించడం వలన భవిష్యత్తులో నీటి ఎద్దడిని అరికట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ పథకం మరియు సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా హరితహారం, ప్లాంటేషన్ పనులను విస్తృతంగా చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఎంఏ పిడి విజయ ప్రసాద్,బుక్కపట్నం ఎంపీడీవో, ప్లాంటేషన్ మేనేజర్, ప్లాంటేషన్ సూపర్వైజర్లు, ధర్మవరం జణజూ=జ సిబ్బంది, కేజీబీవీ స్కూల్ ఉపాధ్యాయులు ఉ సిబ్బంది, ఎదీ + =ూవీ + సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి గడువులోగా పరిష్కరించండి

**ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ కు సంబంధించి సానుకూల ప్రజా దృక్పథాన్ని మరింత మెరుగుపరచాలి..**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 24 :** – అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 500 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 236 అర్జీలు, ఇతర అర్జీలు 264 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఆర్జీలను అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రతిరోజు అర్జీలపై శ్రద్ధ పెట్టి అర్జీల పరిష్కారంపై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పరిష్కరించడం చేయాలని, క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ కు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యతిరేకతను తగ్గించాలని ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ పరిధిలో ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఉరవకొండ, బుక్కరాయసముద్రం, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లను ప్రతిరోజు ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటలలోపు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు తనిఖీ చేసేలా వారికి తెలియజేయాలని డిపిఓని ఆదేశించారు. డ్వామా పరిధిలో విబిజి రామ్ జీ కింద గుంతలేని రహదారులను ఏర్పాటు చేసేందుకు పైలట్ గ్రామాలుగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామాలను ఎంపిక చేసి అక్కడ గుంతలను పూడ్చే పనుల కోసం ప్రతిపాదనలు పంపి మంజూరులు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా పీహెచ్సీలు, సిహెచ్ లలో డాక్టర్లు సమయానికి అందుబాటులో ఉండడం లేదని, ఆయాచోట్ల ఏ సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉంటారనే సమయాలను తెలిపేలా బోర్డులు ఉండాలన్నారు. ప్రతిరోజు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ విషయమై గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని, ప్రజలకు తెలియజేయాలని జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ జిల్లా అధికారిని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, మధ్యాహ్న సమయంలో సచివాలయాలను మండల స్థాయి అధికారులు తనిఖీలు చేయాలని, అక్కడ ఉద్యోగుల అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకోవాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ మరింత పెంచేలా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల బీమా చెక్కుల పంపిణీ...

## జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్





**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 24:** అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష, విద్యాశాఖఆధ్వర్యంలో బాలల భీమా పథకం ద్వారా మంజూరైన నగదును చెక్కు రూపంలో ఆయా విద్యార్థుల బాధిత కుటుంబాలకు జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ స్థానిక జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ఉదయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల బీమా పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 25000 చొప్పున అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఒక ఏడాదికి కేవలం రూ. 5 లు విద్యార్థి పేరు మీద బాలల బీమా పథకం చేయిస్తే వివిధ ప్రమాదాలు, పాముకాటు తదితర సంఘటనల్లో మృతి చెందిన విద్యార్థులకు ఈ ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని అందువల్ల 1 నుండి 10 తరగతి వరకు చదివే విద్యార్థులకు బాలల బీమా పథకం లో నమోదు చేయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా మన జిల్లాలో పేద ప్రజల కుటుంబాలకు ఈ పథకం ఉపయోగపడుతున్నట్లు తెలిపారు.

**విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి....**

అరుణ్ తేజ (8వ తరగతి) కొత్తకోట గ్రామం వజ్రకరూర్ మండలం, మణికంఠ చౌదరి (8 తరగతి) రాయలప్ప దొడ్డి బ్రహ్మసముద్రం మండలం, ప్రణయ్ (2 తరగతి ) శ్రీరంగపురం బెలుగుప్ప మండలం . ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ఏపీసి శైలజ, డిఈ జయరాం సీఎమ్ఓ చంద్రశేఖర్, జి సి డి ఓ కవిత, ఎస్ ఏ ఉమ్మి సల్మా తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

**పోలీస్ ప్రజా ఫిర్యాదులకు 92 అర్జీల స్వీకరణలి**

**జిల్లా ఎస్పీ.జగదీష్**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 24** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు ప్రతిష్ట పెంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం అందించాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ా+=ూ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ మొత్తం 92 పిటిషన్లను స్వీకరించారు. కుటుంబ తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక మోసాలు మరియు శాంతిభద్రతలకు సంబంధించిన పలు సమస్యలపై ఫిర్యాదుదారులు ఎస్పీకి విన్నవించుకున్నారు. అనంతరం ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను (ూనూ) ఆదేశించారు. బాధితులకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, మహిళా డీఎస్పీ మరియు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ సెకండ్ ఫేజ్ మరో 10 రోజులు గడువు కోరుతూ

## ఎమ్మెల్యే నల్లమిల్లి వినతి పత్రం

**సినీ నటులు ప్రకాష్ రాజు ఓటు తొలగించిన విధంగా మిగిలిన చోట్ల కూడా ఇదే చర్యలు తీసుకోవాలనికోరిన ఎమ్మెల్యే**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 24:** ఒక ప్రాంతంలో నివాసం ఉంటూ వేరే ప్రాంతంలో ఓటు హక్కు కలిగి ఉంటున్న వారి ఓటుకు సంబంధించి ఎక్కడైతే ఆరు నెలలుగా నివాసం ఉండటం లేదో అక్కడ వారి ఓటు తొలగించి నివాస ప్రాంతంలో ఓటు హక్కు కల్పించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి కోరారు. సోమవారం వెలగపూడి సచివాలయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో కమీషనర్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్ రెడ్డి కలిసి సర్ సెకండ్ ఫేజ్ ఈనెల 31 తో ముగుస్తున్న నేపథ్యంలో మరో 10 రోజులు గడువు పెంచమని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు. ఈ సందర్భంగా కర్ణాటకలో ప్రముఖ సినీ నటులు ప్రకాష్ రాజు ఓటును ఎన్నికల కమిషన్ తొలగించిన విధంగానే మిగిలిన చోట్ల కూడా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్ వివేక్ యాదవ్ కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.